జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 5 | జనవరి | 2026 ◆ పేజీలు : 7

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి రోజు టెట్ పరీక్షలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4, ప్రజా జ్యోతి** జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్షా కేంద్రాలను

మిగతా 2 లో...




# అభివృద్ధిలో... బిందు మార్క్

2 లో..

ప్రస్తుత సమాజంలో ప్రజాప్రతినిధులుగా తమకు ఓటు వేసి గెలిపించిన ప్రజలకు ఏదో ఒకటి చేయాలని ఆలోచన అరుదుగా ఉంటుంది.... ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎలాగైనా నెరవేర్చాలని ఆరాటం కొందరికే ఉంటుంది. తమకు ఓట్లు వేసి గెలిపించారులే.. ఇక వారితో నాకేంటి.. వారి గురించి పట్టించుకోవాల్సిన అవసరం లేదులే.. ఎన్నికల సమయంలో ఇచ్చిన పనులను పూర్తి చేయాల్సినంత ఆరాటం మాకెందుకులే అని అనుకునే రోజుల్లో తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని గత, ప్రస్తుత ఎమ్మెల్యేల సహకారంతో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కుతుంది. ప్రజల కష్టసుఖాల్లో తాను ఉన్నానని... ఎవరు అధైర్య పడవద్దని అండగా ఉంటానని తన వంతు భరోసా నిస్తూ ముందుకు సాగుతున్నారు 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సంద బిందు ప్రవీణ్. ప్రజల్లో మమేకమై వారి ఇంట్లో కుటుంబ సభ్యురాలిలా మెదులుతూ ప్రతిక్షణం వారి వెన్నంటే ఉంటూ వార్డు కౌన్సిలర్ అన్న పదానికే వన్నె తెచ్చింది సంద బిందు ప్రవీణ్ అనేది వాస్తవమని ఆ ప్రాంత ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

● ఇల్లందు, ప్రజాజ్యోతి

● వార్డు అభివృద్ధిలో పరుగులు ● మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యే సహకారంతో పనులు పూర్తి ● ప్రజల మనసు గెలుచుకున్న మాజీ కౌన్సిలర్ ● గత ఎన్నికల సమయంలో చెప్పిన వాటికన్న మరెన్నో పనులు పూర్తి ● కావడమే ప్లస్ పాయింట్ ● వార్డు ప్రజల అశీసులు సంద బిందు కే ● మరల ఓట్లు అడిగే హక్కు మాజీ కౌన్సిలర్ కే ఉందా ● రిజర్వేషన్ కలిసోస్తే మళ్ళీ ఎన్నికల బరిలో ● ప్రజలే గెలిపిస్తారనే నమ్మకం

# ఐటీసీ కర్మాగారంలో ప్రమాదం

**–వన్ ఏ మిషన్ రివైండర్ వద్ద కార్మికునికి గాయాలు**

**బూర్గంపహాడ్, జనవరి 4 (ప్రజా జ్యోతి):** పారిశ్రామిక వాడ సారపాక ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారంలో ఆదివారం ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడి చేతికి గాయాలయ్యాయి. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సారపాకకు చెందిన బత్తుల కిషోర్ ఐటీసీ పీఎస్పీడీలో కాంట్రాక్టు కార్మికుడిగా పనిచేస్తున్నారు. రోజు వారీ విధుల్లో భాగంగా కర్మాగారంలో వన్ ఏ మిషన్లో రివైండర్ వద్ద పేపర్ రీల్స్ కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కిషోర్ కుడి చెయ్యి రివైండర్ తాకడంతో గాయమైంది. వెంటనే స్థాని



కంగా ఉన్న కార్మికులు ఐటీసీ డిస్పెన్సరీలో ప్రథమచికిత్స చేయించి స్కానింగ్ నిమిత్తం

# 'కార్పొరేషన్'లో కూడా మనదే విజయం...

**– ప్రతి కార్యకర్త కస్టపడి పనిచేయాలి**
**– ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**కొత్తగూడెం సింగరేణి, జనవరి 4 – ప్రజాజ్యోతి:** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ముందస్తు ఎన్నికల కొరకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం బాబు క్యాంప్ నందు జి.ఎస్ ఫంక్షన్ హాల్ నందు సమావేశం అయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా

మిగతా 2 లో...



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మొదటి రోజు టెట్ పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి... )

ఏర్పాటు చేయడం జరిగిందని . ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్ కు 44 మంది, రెండవ సెషన్ కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా అబ్దుల్ కలాం ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్ కు 60 మంది, రెండవ సెషన్ కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని కలెక్టర్ తెలిపారు, ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని ,. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు. టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది, పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని కలెక్టర్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

# 'కార్పొరేషన్'లో కూడా మనదే విజయం...



(మొదటి పేజీ తరువాయి... )

పనిచేయాలని, పార్టీతో సంబంధం లేకుండా అందర్నీ కలుపుకొని ఒక్కతాటి మీదుగా ఉండాలి ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత కమిటీని రద్దుచేసి కొత్తగా ఓ రెండు రోజుల్లో కమిటీ ఏర్పాటు అండి కమిటీగా ఏర్పడిన వారు ఎన్నికల్లో నిలబడే వ్యక్తి రిజర్వేషన్ కి అనుకూలంగా ఉండి వారిని మీరందరూ కలిసి ఎన్నుకోవాలన్నారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు రానివారికి మళ్ళీ కొత్తగా అవకాశాలు ఇస్తామని, అందుకు తానుగాని మిగతా మంత్రులు గాని పూర్తి సహాయం అందిస్తామని వారు మాట్లాడారు హస్తం గుర్తుపై హై కమాండ్ ఎవరికైతే టికెట్ ఇవ్వడం జరుగుద్దో వారిని తప్పకుండా మనమందరం ఒక్క మాటగా అందరం కలిసి గెలిపించుకోవాలని, పార్టీ అందర్నీ కలుపుకోబోయి ఈ రెండు రోజుల్లో మీరు సమావేశమై ఒక తాటి మీదుగా ఉండి ఒక కమిటీగా ఏర్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఊగంటి గోపాలరావు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ (చిన్ని), నాగ సీతారాములు, రజాక్, వనచర్ల విమల, సవేర్ బాబా, ఆరెపల్లి అశోక్ , కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐటీసీ కర్మాగారంలో ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి... )

భద్రాచలం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ప్రాణాపాయం లేకపోయినప్పటికీ కిషోర్ కుడిచేతికి గాయం కావడంతో ఆసుపత్రిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మేజర్ పంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ నాయక్ భద్రాచలంలో చికిత్స పొందుతున్న కార్మికుడు కిషోర్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఐటీసీ యాజమాన్యం కార్మికుడి ఆరోగ్యపరిస్థితిని తెలుసుకుని పూర్తిస్థాయి వైద్యం అందేలా చూడాలని, ఐటీసీలో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

# అభివృద్ధిలో... "బిందు" మార్క్













**ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ గా గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచి.. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి... వార్డులో ఎలాంటి అభివృద్ధి పనులు లేకుండా పూర్తి చేసి ఆ వార్డులో మాజీ వార్డు కౌన్సిలర్ సంద బిందు ప్రవీణ్ తన మార్క్ ను చూపారు. 14వ వార్డులో గుంతల మయంగా ఉన్న రోడ్లను సీసీ రోడ్లుగా, పలు ప్రాంతాలను బ్లేడు ట్రాక్టర్లతో శుభ్రం చేయడం తో పాటు అధికారులతో నిత్యం అందుబాటులో ఉంటూ 14వ వార్డు లింకు రోడ్డును సైతం పాలకవర్గం పూర్తయ్యేలోపే పనులను కంప్లీట్ చేయడం ఆమె పనితనానికి నిదర్శనం అనే చెప్పొచ్చు. గత పాలకవర్గంలో రూ. కోట్ల నిధులతో ప్రతి గల్లీలో సిసి రోడ్లతో పనులను పూర్తి చేయడం జరిగింది. సత్యనారాయణ పాసి ఇంటి వద్ద నుండి బైపాస్ రోడ్డుకు సుమారు 150 మీటర్లు, మరో 80 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణం, బైపాస్ రోడ్డు లింకు రోడ్డు 60 మీటర్లు, నెల్లి కొమరయ్య ఇంటి ప్రక్కన నుండి బైపాస్ రోడ్డు కలుపుతూ 90 మీటర్ల సిసి రోడ్డు, శంభో దయాల్ ఇంటి ప్రక్కన నుండి బిందెలాల్ ఇంటి వరకు 30 మీటర్ల రోడ్లను పూర్తి చేయడం కోసం నిరంతరం కృషి చేశారు. మరీ ముఖ్యంగా సింగరేణి నీటిపై ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్న 14వ వార్డుకు మిషన్ భగీరథ మంచినీరు వచ్చేందుకు ఆమె చేసిన కృషి ఎంతో ఉందని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. వార్డు అభివృద్ధి కోసం మాజీ, ప్రస్తుత ఎమ్మెల్యేల సహకారంతో వార్డులో ప్రతి పనిని పూర్తి చేయడంలో కీలక పాత్ర వహించారనేది వాస్తవం. వార్డులో ప్రజలకు అవసరమయ్యే ప్రతి ఒక్క పనిని పూర్తి చేయడంతో మాజీ కౌన్సిలర్ సంద బిందు ప్రజల మనసు గెలుచుకున్నారని 14వ వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రధానంగా 14వ వార్డు మాజీ కౌన్సిలర్ సంద బిందు ప్రవీణ్ విద్యావంతురాలు కావడం, ప్రతి సమస్య పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండడం, సమస్య పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడే చాతుర్యం ఉండటం వల్లనే ఇన్ని పనులు పూర్తి చేయడం జరిగిందనేది వాస్తవం. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నందున రిజర్వేషన్ కలిసి వస్తే.. వార్డు ప్రజల ఆశీస్సులు మాజీ కౌన్సిలర్ అయిన సంద బిందుకే ఉండటం, అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం వల్ల అవార్డులో మరల ఓట్లు అడిగే హక్కు కేవలం సందబిందుకే ఉందని వార్డు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా తన వార్డు ప్రజలు దోమలు, ఇతర పురుగులు, విష సర్పాల వల్ల ఇబ్బందులు పడవద్దని, పారిశుద్ధ్య కార్మికులతో ఎప్పటికప్పుడు వార్డులోని ప్రతి గల్లీని శుభ్రం చేయించడం ఆమె పనితనానికి నిదర్శనం. మరి ముఖ్యంగా వార్డులో ఏలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టినప్పటికీ తాను ప్రజలతో మమేకమై దానికి సంబంధించి ప్రజలకు పూర్తిస్థాయిలో వివరిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుంది. తన హయంలో 14వ వార్డులో జరిగిన అభివృద్ధి పనులు, ప్రజల ఆశీర్వాదాలు తనను గెలిపిస్తాయని సంద బిందు ప్రవీణ్ పూర్తి నమ్మకంతో ఉన్నారు.

# ఎన్ కౌంటర్ మావోయిస్టుల గుర్తింపు

## మృతి చెందిన మావోయిస్టులపై అరవై లక్షల రివార్డు

**చర్ల, జనవరి 04:(ప్రజా జ్యోతి):** ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలోని దక్షిణ ప్రాంతంలోని కిష్టారామ్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని పామ్లూర్ అడవుల్లో జరిగిన భీకర ఎన్కౌంటరలో భద్రతా దళాలు భారీ విజయం సాధించాయి. ఈ ఎన్కౌంటర్లో, కొంటా ఏరియా కమిటీ ఇన్ఛార్జ్ (డివిసిఎం ) వెట్టి మంగడు అలియాస్ ముక్కా మరియు కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి (ఎసిఎం ) మాద్వి హితేష్ అలియాస్ హుంగాతో సహా 12 మంది మావోయిస్టు కార్యకర్తల మృతదేహాలను, ఆయుధాలతో పాటు, ఐదుగురు మహిళా మావోయిస్టులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మరణించిన మావోయిస్టులలో ఒక సి వై పీ సి , ఒక డి వి సి ఏం , ఏడుగురు ఏ సి ఏం లు , ముగ్గురు పార్టీ సభ్యులు ఉన్నారు. మరణించిన మావోయిస్టులందరికీ కలిపి 60 లక్షల రివార్డ్ బహుమతి లభించింది. ఈ కార్యకర్తలు దివంగత అమరవీరుడు అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆకాష్ రావు గిర్పుంజేను ఐ ఈ డి పేలుడులో హత్య చేయడానికి జరిగిన కుట్రలో కూడా పాల్గొన్నారు. దక్షిణ సుక్మాలోని పామ్లూర్ అడవుల్లో సాయుధ మావోయిస్టులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారం ఆధారంగా డిఆర్జి సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించిందని సుక్మా పోలీస్ సూపరింటెండెంట్ కిరణ్ చవాన్ తెలిపారు. ఈ ఆపరేషన్ సమయంలో, శనివారం ఉదయం 8:00 గంటల ప్రాంతంలో భద్రతా దళాలు మావోయిస్టుల మధ్య అడపాదడపా కాల్పులు ప్రారంభమయ్యాయి అని సెర్చ్ ఆపరేషన్ సమయంలో వివిధ ఎన్కౌంటర్ ప్రదేశాల నుండి 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు అని అన్నారు . భారీ ఎత్తున ఆయుధాలు స్వాధీనం ఎన్కౌంటర్ స్థలం నుండి ఈ క్రింది ఆయుధాలు మరియు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. **స్వాధీనం చేసుకున్న ఆయుధాలు :** ఏ కె -47 రైఫిల్ – ఒకటి (౩౦ రౌండ్లతో), ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ – ఒకటి (10 రౌండ్లతో), ఐ యెన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్ – ఒకటి (26 రౌండ్లతో), బి జి ఎల్ లాంచర్ – నాలుగు , బి జి ఎల్ సెల్ – 11, 12 బోర్ రైఫిల్ – ౦౩ (౦8 రౌండ్లతో), వైర్లెస్ సెట్ – ఒకటి, స్కానర్ సెట్ – రెండు ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భగా బస్తర్ రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సుందర్రాజ్ పట్టలింగం మాట్లాడుతూ"బస్తర్ ప్రాంతంలో శాంతి స్థిరత్వం వైపు నిర్ణయాత్మక పురోగతి సాధిస్తున్నారు. హింసకు భవిష్యత్తు లేదు. హింసను కొనసాగించే మావోయిస్టులు సకాలంలో ప్రధాన స్రవంతిలోకి తిరిగి వచ్చి బస్తర్ అభివృద్ధి సామరస్యం కోసం ప్రచారంలో భాగం కావాలి అని అన్నారు . ఎన్కౌంటర్లో మరణించిన కీలక మావోయిస్టు కార్యకర్తల వివరాలు వెట్టి మంగడు అకా ముక్క డి వి సి ఏం రివార్డ్ 08 లక్షలు,2006 నుండి 2025 వరకు పౌరులు మరియు భద్రతా దళాలపై జరిగిన అనేక పెద్ద ఊచకోతలు ఐ ఈ డి దాడులతో సహా 41 కేసులలో వాంటెడ్.మాద్వి హితేష్ అలియాస్ హంగా (ఏ సి ఏం ) రివార్డ్ 8 లక్షలు 14 తీవ్రమైన కేసుల్లో వాంటెడ్, ఏ ఎస్ పీ అమరవీరుడి కేసులో ప్రమేయం ఉంది. పోడియం జోగా సి వై పీ సి రివార్డ్ పది లక్షలు, కొమరం బద్రి ఏ సి ఏం రివార్డ్ ఐదు లక్షలు, జిత్రు మద్వి ఏ సి ఏం రివార్డ్ ఐద లక్షలు,మద్వి సుక్కా ఏ సి ఏం రివార్డ్ ఐదు లక్షలు, ముచకి మున్నీ ఏ సి ఏం రివార్డ్ ఐదు లక్షలు, మద్వి జమ్లీ ఏ సి ఏం రివార్డ్ ఐదు లక్షలు,పోడియం లైటింగ్ ఏ సి ఏం రివార్డ్ ఐదు లక్షలు,తమో నంద పీ ఏం రివార్డ్ రెండు లక్షలు,మడకం రామ పీ ఎం రివార్డ్ ఒక లక్ష, మాసే పీఎం రివార్డ్ ఒక లక్ష కలిగిన మావోయిస్టులుగా అధికారులు గుర్తించారు .








# రాబోయే ఎన్నికల్లో ఆర్ఎల్డి సత్తా చాటుతుంది

- కొత్తగూడెంలో ఆర్ఎల్డి బైక్ ర్యాలీ
- ఆర్ఎల్డి భద్రాద్రి జిల్లా విస్తృత స్థాయి సమావేశం
- పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు కపిలవాయి దిలీప్ కుమార్
- జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కార్యక్రమం





**కొత్తగూడెం, జనవరి 4 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్.ఎల్.డి విస్తృత స్థాయి సమావేశాన్ని కొత్తగూడెంలోని పి ఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం ఏర్పాటు చేశారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కు జిల్లా అధ్యక్షులు కట్ట సతీష్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టీ, మైనారిటీ నాయకులకు కపిలవాయి దిలీప్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో కపిలవాయి మాట్లాడుతూ..రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో ఆర్.ఎల్.డి పోటీ అభ్యర్థుల పోటీ చేస్తారని తెలిపారు. మరి కొద్ది రోజులలో యువతకు రిటైర్డ్ ఆర్మీ అధికారులతో, శిక్షణ ఇచ్చి, లక్ష్యం కోసం లక్ష సైన్యం అనే కార్యక్రమంతో ఆర్ఎల్డి యువతని శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారు చేస్తామన్నారు. రెడ్డిల,రావుల పరిపాలనలో బీసీలకు, ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు అన్యాయం జరిగిందని,రాష్ట్రయ లోక్ దళ్ తో సంపూర్ణ న్యాయం చేకూరుతుందని అన్నారు. ఇప్పుడున్న యువతకు మరిన్ని అవకాశాలు రావాలంటే ఆర్ఎల్డి అధికారాన్ని చేపట్టాలన్నారు. రాబోయే ఎన్నికలలో పోటీకి ముందుకు వచ్చిన అభ్యర్థిలకు ఆర్ఎల్డీ పార్టీ సంపూర్ణ మద్దతుతో ఎన్నికలకు కావాల్సిన మెటీరియల్, ప్రచారం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీసి జెఎసి తెలంగాణ చైర్మన్ నారగోని, బీసీ చైర్మన్ ప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఆర్ఎల్డీ అధ్యక్షులు కట్టా సతీష్, యాదాద్రి భువనగరి ఆర్ఎల్డీ అధ్యక్షులు బీరప్ప, ఖమ్మం ఆర్ఎల్డి అధ్యకులు జానీ, మహబూబాబాద్ ఆర్ఎల్డీ అధ్యకులు డివై గిరి, టీఆర్ఎల్డీ ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్, నరసింహారావు, జి. వెంకటేశ్వర్లు, జి. వెంకటస్వామి, సుధాకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూదం నిర్వాహకులపై కఠిన చర్యలు

- జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మి





**అన్నపురెడ్డిపల్లి, జనవరి 4, ప్రజా జ్యోతి:** 2026 సంక్రాంతి పండుగను ప్రజలు శాంతియుతంగా, సురక్షితంగా మరియు ఆనందంగా జరుపుకోవాలని పోలీస్ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండలం పరిధిలో కోడి పందేలు, పేకాట (కార్డుల జూదం), అక్రమ మద్యం విక్రయాలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరగకుండా పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, సున్నిత ప్రాంతాల్లో నిఘా పెంచినట్లు వెల్లడించారు.కోడి పందేలు, పేకాట చట్టరీత్యా నేరమని, వీటిలో పాల్గొన్న వారితో పాటు ఈ కార్యక్రమాలకు స్థలాలు కల్పించిన వారు, నిర్వహించిన వారు, ప్రోత్సహించిన వారిపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.జూదం వంటి అక్రమ కార్యకలాపాలు యువతను తప్పుదారి పట్టించి కుటుంబ వ్యవస్థను దెబ్బతీస్తాయని, ఆర్థిక నష్టాలతో పాటు సామాజిక సమస్యలకు దారితీస్తాయని తెలిపారు. సంక్రాంతి పండుగ సంప్రదాయాలను కాపాడుకుంటూ చట్టాన్ని గౌరవిస్తూ పండుగను జరుపుకోవాలని ప్రజలను కోరారు.తమ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా కోడి పందేలు లేదా జూదం జరుగుతున్నట్లు గమనించినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 / 112కు సమాచారం అందించాలని సూచించారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

## ఎర్రజెండా ప్రజల అండ..!

- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**పినపాక,జనవరి 04(ప్రజాజ్యోతి ):** ఖమ్మంలో జనవరి 18 వ తేదీన జరగబోయే టువంటి భారీ బహిరంగ సభకు పినపాక ప్రాంతం నుండి పెద్ద ఎత్తున కదలి రావాలి. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి శాబీర్ పాషా మాట్లాడుతూ..రానున్న రోజుల్లో ప్రజల పక్షాన పనిచేయడానికి మరింత మద్దతు ఇక్కడ ప్రజల మద్దతు కావాలని మద్దదు కోరటం జరిగింది.నిన్న చర్ల నుండి జరిగినటువంటి ప్రచార యాత్ర ఈరోజు పినపాక మండలానికి చేరుకుందని, ఈ పినపాక మండల ప్రాంతానికి మ్యూనిస్టు పార్టీకి 60 సంవత్సరాల అనుబంధం ఉందని,ఈ ప్రాంతంలో అనేకమంది అమర జీవులు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఇవాళ రెండు మండలాలు మారిన పినపాక,కరకగూడెం ల్లో గిరిజనులకు, గిరిజనేతరుల ప్రజలకు రైతాంగానికి, పేదలకు ఎర్రజెండా నిలబడింది. కొన్ని వందల గ్రామాల నిర్మించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని,వేల,లక్ష ఎకరాల పేదలకు పోడు భూములు కానీ అటవీ భూములు, ప్రభుత్వ భూములు పంచి పినపాక ప్రాంతంలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు భూములను సాధించిన చరిత్రని కొనియాడారు. మారుమూల గ్రామాలలో కరెంట్,రోడ్లు అదేవిధంగా సాగునీటి సౌకర్యాలు అనేక చెక్ డ్యాములు,రిజర్వాయర్లు నిర్మించి సస్యశ్యామైనటుబంటి ప్రాంతంగా ఈ ప్రాంతం నిలబెట్టడంలో ఎర్రజెండాది ప్రధానమైన పాత్రని,భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రజలకు సాగుతున్న బాధితులకు అండగా ఎర్రజెండా అనేక ప్రయత్నాలు చేసిందని గుర్తు చేశారు.అనేక కేసులను కూడా ఎదుర్కొని కమ్యూనిస్టు పార్టీ జనం పక్షాన నిలబడి పనిచేసిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. సిపిఐ ఆవిర్భవించిన తర్వాతనే ఈ దేశ జాతీయోద్యమ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీ అగ్రభాగంగా నిలబడిందని, మన తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగంగా విలీనం కావడానికి సాగిన రైతాంగ సాహిద పోరాటానికి ఎర్రజెండా సిపిఐ నాయకత్వం వహించింది. దున్నే వాడికి భూమి కావాలని నిదానంతో ఈ దేశంలో కోటానకోట్లాది ఎకరాల భూమిని పేదల చేతికి అందించిన ఏకైక రాజకీయ పార్టీ సిపిఐ మాత్రమే అని తెలియజేశారు.పదవులు ఉన్నా లేకపోయినా అధికారం ఉన్న,లేకున్నా ప్రజల పక్షాన నిలబడేది మాత్రం ఎర్రజెండాని గుర్తు చేశారు.పక్కనే ఉన్నటువంటి బిటిపిఎస్ నిర్మాణానికి సహకరించిందని ఇవాళ 400 వందల మంది కార్మికుల పర్మినెంట్ గా పనిచేస్తున్నారంటే భారత కమ్యూనిస్టు పార్టీ చలువుతో తప్ప మరొకటికాదని అమరజీవి అయోధ్య గారు నాటి రాష్ట్రపతి నాయకత్వం అందరి నాయకత్వంలో పోరాడాడి నిర్వాసితులకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత బిటిపిఎస్ యాజమాన్యానికి ఉందని, పక్కనే ఉన్నటువంటి సీతారామ ప్రాజెక్ట్ ఏడున్నర లక్షల ఎకరాల ఆయకట్టుతో సాగుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలోసిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షాబిర్ బాషా గారు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు గారు నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి గారు,జిల్లా మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి,జిల్లా సమితి సభ్యులు గద్ద మనోహర చారి,పత్తిపాటి నాగేశ్వరావు,మండల కార్యదర్శి పద్మనాభ రాజు, ఏఐటియుసి మండల కార్యదర్శి కుమార్,మాజీ సర్పంచ్ వర్సా నరసింహారావు,మండల కార్యవర్గ సభ్యులు గురజాల సుబ్రహ్మణ్యం,పొనగంటిపురుషోత్తం,తంగళ్ళపల్లి ఎంకన్న ,కొప్పుల రవణ,బొగ్గం ధర్మారావు,కారం రమేష్ ,బగ్గం దుర్గ ,బత్తుల అనిల్ రెడ్డి ,మోడెం గణేష్ యాతల కాసు, నరసయ్య, గడ్డం వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

- ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు



**కొత్తగూడెం, జనవరి 4 (ప్రజాజ్యోతి):** కొత్తగూడెం ఆర్టీసీ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ఏర్పాటు చేశారు.ఆర్టీసీ డిస్పెన్సరీలో ఆర్టీసీ ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్ఎఫ్ డి. వెంకటేశ్వర్లు, ఏఎంవిఐలు రాకేష్, శ్వేత, అశోక్, డాక్టర్లు తిరుమలరావు, శ్రీనివాస్ రెడ్డి,ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి , సూపర్వైజర్ వై నాగేష్, ఎస్ఎం కేఎం రావు, శేషుబాబు, వైఎన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపాల్సిందే

- జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర



**పినపాక,జనవరి 04(ప్రజాజ్యోతి ):** ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వ అధికారులు ఉక్కు పాదం మోపాలని దాని వెనక ఎంతటి వారు ఉన్న ఉపేక్షించకుండా కేసులు నమోదు చేయాలని జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల రామకృష్ణ దొర డిమాండ్ చేశారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో ఆయన మాట్లాడారు. పేపర్లలో వార్తలు వచ్చినప్పుడు మాత్రమే అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి తరువాత ఎటువంటి చర్యలు ఉండటం లేదని ఇటువంటి చర్యలను సంఘం తరఫున తీ వ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అని చెప్పి అటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తున్నారని మండిపడ్డారు. దీనిపై గిరిజన ద ర్బార్ లో, జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జా తి ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం మండల అధ్యక్షులు శ్రీను పాల్గొన్నారు.

## పెరిక కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలి

- రాష్ట్ర పెరిక సంఘం రాష్ట్ర నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య
- జిల్లా నూతన కమిటీ అధ్యక్షుడుగా పూజారి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4, ప్రజా జ్యోతి:** పెరిక కులస్థులు అన్ని రంగాలలో ముందుండాలని పెరిక సంఘం రాష్ట్ర సంఘం నాయకుడు యర్రంశెట్టి ముత్తయ్య, ఉపాధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్ వర్మ అన్నారు. ఆదివారం పాల్వంచ పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద భవానీ ఫంక్షన్ హాల్ లో పురగిరి క్షత్రియ పెరిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక ,రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ అధ్యక్షుడుగా పూజారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా యర్రంశెట్టి నరసింహారావుతో పాటు పలువురుని నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. పెరిక సంఘం కులస్థులు విద్య, వైద్య, రాజకీయ, వ్యాపార రంగాల్లో ముందుండాలన్నారు. అదేవిధంగా పెరిక కులస్థులు ఏకతాటిపై ఉంటు సంఘం బలోపేతం చేయాలన్నారు. అనంతరం హైదరాబాదుకు చెందిన కానుగంటి శ్రీను దంపతులు ఆధ్వర్యంలో జిల్లాలోని 41 మందికి 5 లక్షల విలువ విలువ గల కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం జిల్లాలోని ఇటీవల గెలిచిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బొలిశెట్టి రంగా రావు, అంకతి ఉమామహేశ్వరరావు, మల్లేషం, లక్ష్మీ నారాయణ, ఆక రాధాకృష్ణ,సంఘని మల్లేశ్వర్, అంకతి వెంకట రమణ, అంకత మల్లికార్జున రావు, శ్రీనివాసరావు, సాయిని నరేందర్, కర్రె సురేందర్, నట్టె మోహన్ రావు, తిప్పని సిద్ధులు, అత్తె నరేందర్, తుమ్మటి గంగాధర్, పల్నాటి నాగేశ్వరరావు, దిడ్డి మోహన్ రావు తదితరులు.



# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు

- కలెక్టర్ జితేష్ వి పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4, ప్రజా జ్యోతి:** ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచలోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన 'ప్రగతి టుగెదర్' కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ. .. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గోపాల్, కొత్తగూడెం ఆర్డీఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నాయకులు కక్ష పూరితంగానే అక్రమ కేసులు

- దాసుతండా సర్పంచ్ భూక్య చందర్ సింగ్ రాథోడ్



**టేకులపల్లి జనవరి 4, ప్రజాజ్యోతి :** అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్షతోనే ఉద్దేశపూర్వకంగానే అక్రమ కేసులు పెడుతున్నారని టేకులపల్లి మండలం దాసు తండా సర్పంచ్ భూక్య చందర్ సింగ్ రాథోడ్ అన్నారు. టేకులపల్లి మండలం కేంద్రంలో ని ప్రెస్ క్లబ్లో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ శనివారం దాసుతండా గ్రామపంచాయతీ రేగుల తండా గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టానని అన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ రెడ్యా నాయక్ పనులు జరుగుతున్న వద్దకు వచ్చి ఇక్కడ సర్పంచులు ఎవరూ లేరని, తానే ఇంచార్జ్ అని చెప్పుకొని వాట్సాప్ గ్రూపులో పెట్టడం జరిగిందన్నారు. దీంతో రెడ్యా నాయక్ ను తనకు జేసిబి వద్ద పనేంటని పనులు మేం చేస్తుంటే మీరు చేస్తున్నట్లు చెప్పుకోవటం ఏంటని అడిగానని చెప్పారు.రెడ్యా నాయక్ తనపై స్థానిక పోలీస్ స్టేషన్లో తనపై కేసు పెట్టారని తెలిపారు.స్థానిక ఎస్సై ఫోన్ చేసి స్టేషన్ కి రమ్మని పిలిచారని,తాను కలెక్టర్ ఆఫీస్లో ఉన్నానని చెప్పానని అన్నారు. సాయంత్రం తన ఇంటి వద్దకు పోలీసులు వచ్చి నేనే వస్తానని చెప్పినా.తనను జీబులో ఎక్కించుకొని వెళ్లారని చందర్ సింగ్ అన్నారు.తనపై రాజకీయ కుట్రపూరితంగానే కేసు పెట్టారని అన్నారు. అధికార పార్టీ నాయకులు తనపై ఒత్తిడి తెచ్చిన వేధింపులు గురి చేసిన సహించేది లేదని హెచ్చరించారు.ఇటీవలే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దాస్ తండా పంచాయతీలో అభివృద్ధి పనులను పరిశీలించిన తనకు సమాచారం ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో 12 సంవత్సరాలపాటు అనేక సేవలు అందించిన నాకు సర్పంచ్ టిక్కెట్ ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, రాజకీయంగా నా ఎదుగుదల అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, ఇండిపెండెంట్ గా పోటీ చేసి గెలుపొందానని అన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పాటు కాంగ్రెస్ పార్టీలో అనేక కార్యక్రమంలో పాలు పంచుకున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేస్తానని, గెలుపొంది తీరుతానని ధీమా వ్యక్తం చేశారు.

## రాజీవ్ యువ వికాస పథకం ఏమైంది

- అర్హులకు వెంటనే యూనిట్లు మంజూరు చేయాలి
- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి మాతంగి సంతోష్ డిమాండ్

**కొత్తగూడెం, జనవరి 4(ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి పొందేందుకు ఏర్పాటు చేసిన రాజీవ్ వికాస్ పథకం ఎందుకు నిలిపివేశారని మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాతంగి సంతోష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విషయం పై ఆదివారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యసమావేశం ఏర్పాటు చేశారు. సమావేశం సంతోష్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సబ్సిడీ రుణాలను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దరఖాస్తులు చేసుకొని ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలతో యూనిట్లు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొంది కుటుంబానికి ఆర్థిక భరోసాను అందించాలని పేర్కొన్నారు. సబ్సిడీ రుణాల కోసం నిరీక్షిస్తున్న యువత ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం దీని పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 16,27,584 మంది దరఖాస్తు చేసుకున్నారని, అయితే ప్రభుత్వ మాత్రం నియోజకవర్గానికి 3500 యూనిట్లు చొప్పున మొత్తంగా 4,16,500 యూనిట్లను మంజూరు చేసిందని అన్నారు. ఆగిన రాజీవ్ యువ వికాస్ రుణాలను వెంటనే అమలు చేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హులైన ప్రతిఒక్కరికి యూనిట్లను మంజూరు చేసి వారు ఆర్థిక స్వలంబన సాధించే దిశగా ప్రోత్సహించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రారంభించక పోతే రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాదిగ యువసేన నాయకులు నల్లాల ఆనంద్, నియోజకవర్గ ఇన్చార్జ నల్లాల కృష్ణ, యుగంధర్, యోగి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్వహణ భారంగా మారుతున్న సిఏసి సెంటర్లు

- టార్గెట్లకు నిలియంగా మారిన సిఎస్సి సెంటర్లు
- సర్వీసులు కావాలని గగ్గోలు పెడుతున్న సిఎస్సి నిర్వాహకులు
- తెలంగాణ ప్రభుత్వ సర్వీస్ లు ఏవి లేకపోవడం ఇందుకు నిదర్శనం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎస్సి సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ



**టేకులపల్లి,జనవరి 04, ప్రజాజ్యోతి:** కేంద్ర ప్రభుత్వ పరిధిలో నిర్వహిస్తూ ఉన్న సిఎస్సి సెంటర్లు కాలం చెల్లె స్థాయికి రానున్నాయి అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎస్సి సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ పేర్కొన్నారు. సిఎస్సి సెంటర్లో నడుపుతున్నటువంటి నిర్వాహకుల పరిస్థితి అధ్వానంగా తయారైందని తెలపడానికి ఆదివారం విలేకరులతో సొసైటీ జాయింట్ సాయి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిఎస్సి మీసేవ సెంటర్లను నిర్వహిస్తూ ఉన్నాయి కానీ వీటి మధ్య సమన్వయ లోపం వలన రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న మీసేవ సెంటర్లకే అన్ని రకములైన సేవలను కేటాయిస్తూ ఉండటం వలన సిఎస్సి సెంటర్ నిర్వాహకులు నష్టాల బారిన పడుతున్నారు అలాగే మీసేవ సెంటర్లు మండల స్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి కానీ సిఎస్సి సెంటర్లు ప్రతి గ్రామస్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి అలాగే నిత్యం ప్రజల్లో మమేకంగా సి ఎస్ సి సెంటర్ నిర్వాహకులు ఉంటారు కానీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి ఆధార్ కార్డు పాన్ కార్డు ఓటర్ కార్డ్ రైతు గుర్తింపు కార్డు లాంటి ప్రతి వాటిని మీసేవ సెంటర్లకు కేటాయించడం జరిగేను తద్వారా సిఎస్సి సెంటర్ల నిర్వహణ అనేది సిఎస్సి సెంటర్ నిర్వాహకులకు భారంగా మారెను సిఎస్సి విభాగం నందు ఉన్నటువంటి జిల్లా స్థాయి యంత్రాంగం కేవలం టార్గెట్లను మాత్రమే చూపిస్తూ ఉండటము ఏ రకమైన కొత్త సర్వీస్ లో తీసుకుని రాకపోవడం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి ఇన్ని రోజులు అవుతున్న నేటికి సిఎస్సి సెంటర్ విభాగంలో తెలంగాణ ప్రభుత్వం యొక్క సర్వీసులు లేకపోవడం గమనార్హం పేర్కొనవచ్చును అదేవిధంగా పక్కనే ఉన్న మిగిలిన రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం యొక్క సర్వీసులు సిఎస్సి విభాగాలలో ఉండడం ప్రశ్నలకు తావు ఇస్తూ ఉన్నది ఒక సిఎస్సి సెంటర్ నిర్వహణ కొరకు కనీసం రెండు లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న పరిస్థితి కలదు తెలంగాణ రాష్ట్ర పరిధిలో రిజిస్ట్రేషన్ జరిగి ఉన్నటువంటి సి ఎస్ సి సెంటర్లు కనీసం పది వేల పైచిలుకు కలవు పరోక్షంగా యువత ఉపాధికి సి ఎస్ సి సెంటర్లు కూడా నిలయంగా ఉన్నాయి కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వీసుల ప్రక్రియల మూలంగా సి ఎస్ సి సెంటర్ల నిర్వహణ భారంగా మారనుంది అనేది కొంతమంది సిఎస్సి సెంటర్ల నిర్వహిస్తున్నటువంటి వి ఎల్ ఈ ఆవేదన జిల్లా స్థాయి యంత్రాంగం ఈ విషయం మీద ఆలోచన చేయని పక్షంలో గ్రామస్థాయిలలో ప్రభుత్వ సంక్షేమం అనేది నిర్వీర్యంగా మారే అవకాశం కలదు ధారావత్ సాయి కృష్ణ అన్నారు.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయం

- లింగాపురం పంచాయతీలో అభివృద్ధి పనులు ప్రారంభం
- లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ
- ఉపసర్పంచ్ తడికల నరేష్





**చర్ల, జనవరి 04(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం లింగాపురం సర్పంచ్ గుగులోతు మంగ, ఉపసర్పంచ్ తడికల నరేష్ ఆధ్వర్యంలో లింగాపురం పంచాయితీ పరిధిలోని ఆయిల్ బంకు ఏరియా నుండి సింపల్లి వెళ్లే రహదారిపై ఇరువైపులా మొలిచిన పిచ్చి మొక్కలను తొలగించి రహదారి వెడల్పు చేసి గుంతల మయంగా ఉన్న రహదారి గుంటలను పూడ్చి ,వీధి దీపాలను, డ్రైనేజీలను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మా మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయమని లింగాపురం పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పంచాయతీకి నిధులు లేనప్పటికీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి లింగాపురం పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని అన్నారు.

## విద్యార్థులకు బియ్యం, పండ్లు వితరణ

**చర్ల, జనవరి 04 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం వనవాసి పరిషత్ కు మండల కేంద్రమైన చర్ల లోని ఆర్టీసి బస్టాండ్ ఎదురుగా గల కూరగాయలు, పండ్ల దుకాణ యజమాని బల్లారి రవి వనవాసీ కొమరం భీం విద్యార్ది నిలయంకు 25 కేజీల బియ్యం, విద్యార్దులకు అరటిపండ్లను అందచేసారు. ఈయన ప్రతినెలా 25 కేజీల బియ్యం, ప్రతి ఆదివారం విద్యార్దులకు ఉచితంగా అరటిపండ్లను అందచేయడం విశేషం. ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారికి దాత వితరణను అందచేసారు. దాత దాతృత్వం పట్ల నిలయ కమిటీ అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు హర్షం వ్యక్తం చేసారు.



# ముగిసిన శీతాకాల ఎన్ఎస్ఎస్ శిబిరం






**చర్ల, జనవరి 04(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఎన్ఎస్ఎస్ 7 రోజుల శీతాకాల శిబిరంలో భాగంగా ఆదివారం సుందరయ్య కాలనీలో విజయవంతంగా ముగింపు పలికారు.చర్ల జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు రోజుల శీతాకాల ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగింది.ఈ ముగింపు కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వి.కామేశ్వరరావు , చర్ల మండల ఏంఈ ఓ వెంకట రమణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు .ఈ సందర్భగా వి . కామేశ్వరరావు మాట్లాడుతూ ఎన్. ఎస్.ఎస్ అంటే సేవ అని సేవా వాలంటీర్లు గా ఉండటం అంటే చాలా గొప్ప గా చెప్పుకోవచ్చు అని ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవ నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడం ప్రతి వాలంటీరు బాధ్యతగా స్వీకరించాలి అని నేను కూడా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ ను అని కరోనా సమయంలో ప్రజల మధ్య లో ఉండి ప్రాణాలు సహితం లెక్కచేయకుండా ప్రజలకు సుమారు రెండు లక్షల 70 వేల రూపాయలు ఖర్చు చేశానని చెప్పారు. ఈ సందర్భగా ఎంఈఓ వెంకట రమణ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ ప్రాధాన్యత వాలంటీర్లకు ఇచ్చే సర్టిఫికెట్ల గురించి వివరిస్తూ మీరు పొందే ఈ సర్టిఫికెట్ ద్వారా భవిష్యత్తులో విద్యకు సంబంధించిన వాటిల్లో గుర్తింపు లభిస్తుందని అన్నారు . ఏడు రోజుల శీతాకాల శిబిరం సుందరయ్య కాలనీలో జిపిఎస్ స్కూలు వెనక ఉన్న రహదారిని నిర్మించి గ్రామంలో పరిసరాల శుభ్రత డ్రైనేజీల క్లీనింగ్ రోడ్డు సుందరయ్య కాలనీ నుండి కొయ్యూరు వరకు ఉన్న పిచ్చి మొక్కలను ముండ్ల పొదలను తొలగించడం జరిగింది అని భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో కార్యక్రమాలని చేసి అందరు సేవా భావాన్ని ఇతరులకు సాయం చేసే గుణాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కె కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల శిబిరం విజయవంతంగా ముగించినందుకు ప్రిన్సిపల్ కు ఎన్.ఎస్ ఎస్ పి. ఓ జి .సుధాకర్ కు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియచేస్తూ దాదాపుగా 5 లక్షల రూపాయల ఖర్చు అయ్యే రహదారి నిర్మాణాన్ని ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం ద్వారా నిర్మించటం జరిగినదని అన్నారు. సేవా భావంతో విద్యార్థులు పనిచేయడం ద్వారా భవిష్యత్తులో ఇతరులకు ఉపయోగపడే విధంగా తయారవుతారని క్రమశిక్షణ ఎన్ఎస్ఎస్ ద్వారా అలవరుచుకోవచ్చని ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజ సేవకు కృషి చేయాలని అన్నారు. ఈ ఎన్ఎస్ఎస్ క్యాంప్ కి సహకరించిన ఎంఈవో వెంకటరమణ ,సర్పంచ్ రాజు, ఉపసర్పంచ్ రాజేశ్వరి వాలంటీర్లకు అభినందనలు తెలిపారు. సర్పంచ్ రాజు మాట్లాడుతూ వాలంటీర్లుగా మంచిగా కష్టపడి మా ఊరికి రోడ్డు మార్గం ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మిమ్మల్ని ఎప్పటికీ మేము మర్చిపోమని అన్నారు. ఎన్.ఎస్.ఎస్ పి.ఓ జి.సుధాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శీతాకాల శిబిరంలో గ్రామ ప్రజలు మమ్మలను ప్రోత్సహించి మాతోపాటు శీతాకాల ప్రత్యేక శిబిరంలో ఆ విశ్రాంతంగా కృషిచేసిన మా ప్రిన్సిపల్ నరేందర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేసారు . అలాగే ప్రత్యేక శిబిరం ఏర్పాటుకు అనుమతించిన కాకతీయ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ కి అలాగే మాకు సహకరించిన ఎన్.ఎస్.ఎస్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వేముల కామేశ్వరరావుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వి.కామేశ్వరరావు ఇంచార్జ్ ప్రిన్సిపాల్ కే. కృష్ణమోహన్, ఎన్.ఎస్.ఎస్ పి.ఓజి. సుధాకర్ ఎంఈఓ వెంకటరమణ, సర్పంచ్ కె రాజు, ఉపసర్పంచ్ రాజేశ్వరి, గ్రామ పెద్దలు పత్రిక విలేకరులు అధ్యాపకులు వాలంటీర్లు పాల్గొన్నారు .

## సర్పంచ్ గా ఓడిపోయిన, మరువని సేవ గుణం



**టేకులపల్లి,జనవరి 04,ప్రజా జ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రలోని సీసీ రోడ్ బజార్లో నివాసం ఉంటున్నటువంటి భూక్య మోతి కాలం చేశారు. స్వర్గస్తులైన భూక్య మోతి కుటుంబ సభ్యులకు 50కేజీల బియ్యాన్ని ఆదివారం ఉమ్మడి టేకులపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మూడ్ పవన్,టేకులపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మూడ్ గణేష్ , భూక్య ఉష,ముఖ్య నాయకులు నర్సింగ్ లక్సమయ్య, నల్లమోతు వెంకన్న,మూడ్ రవీందర్, గుగులోత్ శేఖర్ పలువురు నాయకులు పాల్గొని కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

## రామయ్య సన్నిధిలో గోటి తలంబ్రాల వడ్లకు భక్తిపూర్వక పూజలు



**భద్రాచలం, జనవరి 4,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి పవిత్ర సన్నిధిలో ఆదివారం భక్తి పరవశతతో నిండిన వాతావరణం నెలకొంది. స్వామివారి దివ్య కల్యాణోత్సవంలో సమర్పించబోయే గోటి తలంబ్రాల వడ్లకు రామాలయంలో శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా భక్త రామదాసు భక్త మండలి ఆధ్వర్యంలో వచ్చిన భక్తుల బృందం అపార భక్తిశ్రద్ధలతో వడ్లను స్వామివారికి అర్పించి, శ్రీరామ నామస్మరణతో ఆలయ ప్రాంగణాన్ని పులకరింపజేశారు. ఈ సందర్భంగా స్వామివారి కృప తమ కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని భక్తులు ప్రార్థించారు.రామయ్య సన్నిధిలో జరిగిన ఈ పవిత్ర కార్యక్రమం భక్తుల హృదయాలను ఆనందంతో నింపుతూ, ఆలయాన్ని ఆధ్యాత్మిక కాంతితో అలంకరించింది.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- వాహనదారులు హెల్మెట్ ధరించాలి - ఎస్ఐ రాజేందర్

**టేకులపల్లి,జనవరి04,ప్రజాజ్యోతి:** వాహనదారులు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్ఐ ఎ.రాజేందర్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.హెల్మెట్ వల్ల నిండు ప్రాణం నిలబడుతుంది అని ఆయన అన్నారు. ట్రాఫిక్ నియమాలు కఠిన తరం అయ్యాయి, ముఖ్యంగా, హెల్మెట్ ,సీట్ బెల్ట్, ఫోన్ వాడకం, వేగ పరిమితి ఉల్లంఘనలకు భారీ జరిమానాలు, వాహనం సీజ్ ,లైసెన్స్ రద్దు వంటి చర్యలు ఉంటాయి, ముఖ్యంగా చలానాలను, 45 రోజుల్లో చెల్లించకపోతే వాహన లావాదేవీలు నిలిపివేసి, పెండింగ్ ఉంటే డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసే అవకాశం ఉంది,మైనర్లు వాహనం నడిపితే యజమానులకు రూ. 25000 జరిమానా,లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు,ట్రాఫిక్ నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రాజేందర్ తెలిపారు.రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. రోడ్డుపై ట్రాఫిక్ కి అంతరాయం కలగ కుండా వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు, పాల్గొన్నారు.



## ఆదివాసీల ఆనవాళ్లు... భవిష్యత్ తరాలకు పుస్తక రూపంలో

- స్వయంగా గ్రంథ రచన చేస్తున్న భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్
- తెరపైకి ఆదివాసీ ఇలవేల్పుల చరిత్ర






**భద్రాచలం, జనవరి 4,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఏజెన్సీ అనగానే పచ్చని అడవులు, ఆదివాసీల జీవన శైలి, మాఘ పున్నమి పండుగ వెన్నెల్లో ఇలవేల్పుల జాతరలు, ప్రకృతి సమతుల్యత, సాంప్రదాయాల సజీవత మన కళ్ల ముందు నిలుస్తాయి. ఈ సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ మరో కీలక అడుగు ముందుకు వేశారు.ఆదివాసీల ఇలవేల్పుల చరిత్రను సమగ్రంగా లిఖిత రూపంలో భద్రపరిచి, భావి తరాలకు అందించాలనే సంకల్పంతో స్వయంగా పుస్తక రచనకు పూనుకున్నారు. తలపతులు, ఆర్తి బిడ్డల బృందంతో కలిసి కొండకోనల్లో తిరుగుతూ, ఆదివాసీ పెద్దలు, పూజారులను కలిసి సేకరించిన విశ్వసనీయ సమాచారాన్ని పుస్తక రూపంలో తీసుకురావడానికి చర్యలు చేపట్టారు.స్వయంగా తెలుగు భాషలో ఐఏఎస్ సాధించిన పీవో రాహుల్ ఐఏఎస్, తనకు తెలుగు భాషపై ఉన్న పట్టుతో ఆదివాసీల ఇలవేల్పుల చరిత్రను లోతుగా అధ్యయనం చేసి గ్రంథంగా మలుస్తున్నారు. ఈ పుస్తకంలో ఆదివాసీల సంప్రదాయాలు, పూజా విధానాలు, జీవన విధానం వంటి అమూల్యమైన అంశాలు పొందుపరచనున్నారు.

**142 ఇలవేల్పులపై సమగ్ర అధ్యయనం...** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ గోదావరి తీర ప్రాంతాల్లో సుమారు 142 ఇలవేల్పులు వెలిసిన ప్రదేశాలను సందర్శించిన పీవో రాహుల్, 7 గట్టు గోత్రాలు, సుమారు 750 ఇంటిపేర్లకు సంబంధించిన చారిత్రక నేపథ్యాన్ని సేకరించారు. ఈ మొత్తం సమాచారాన్ని గ్రంథంగా రూపొందించే ప్రయత్నాలు తుది దశకు చేరుతున్నట్లు తెలిపారు. త్వరలోనే ఈ పుస్తకం అందుబాటులోకి రానుంది.

**22 అంశాల ఆధారంగా సవివర పరిశోధన...** కోయ తెగకు చెందిన వివిధ కుల దేవతల ఆవిర్భావ కథలు, పూజా విధానాలు, పండుగలు, ఇలవేల్పుల జాతరలు జరిగే సమయం, వాటి వెనుక ఉన్న లోతైన అర్థాలను 22 అంశాల ఆధారంగా ఈ గ్రంథంలో విశ్లేషించనున్నారు. ఆధునిక జీవనశైలి ప్రభావంతో కనుమరుగవుతున్న ఈ సంప్రదాయాలను లిఖిత రూపంలో భద్రపరచడం ఈ ప్రయత్నంలోని ముఖ్య ఉద్దేశం.ఈ గ్రంథం ద్వారా కోయ తెగ ఆధ్యాత్మిక వారసత్వం, ప్రకృతి–మానవ సంబంధం, సామాజిక జీవన స్ఫూర్తి, భక్తి యొక్క సరళమైన కానీ శక్తివంతమైన రూపం స్పష్టంగా అవగతమవుతుంది. పరిశోధకులు, విద్యార్థులు, సాంస్కృతిక సంపదపై ఆసక్తి కలిగిన ప్రతి పాఠకునికి ఈ పుస్తకం ఒక విశ్వసనీయ మార్గదర్శిగా నిలవనుంది.ఈ అరుదైన సమగ్ర సంకలనం త్వరలోనే పాఠకుల ముందుకు రానుందని ఐటీడీఏ వర్గాలు వెల్లడించాయి.

## నేడు భద్రాచలంతో పాటు నాలుగు మండలాల్లో విద్యుత్తు నిలిపివేత

- ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా విడతలవారీగా సరఫరా

**భద్రాచలం, జనవరి 4,ప్రజాజ్యోతి :** భద్రాచలం ఎన్ పీడీసీఎల్ పరిధిలోని చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం, బూర్గంపాడు మండలాల్లో నేడు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో అధికారులు తెలిపారు.132 కేవీ సీతారామపట్నం–భద్రాచలం ఫీడర్ లో నిర్వహించనున్న మరమ్మత్తుల కారణంగా ఈ విద్యుత్తు నిలిపివేత చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే అవసరాన్ని బట్టి కొన్ని సమయాల్లో అశ్వాపురం, మణుగూరు లైన్ల ద్వారా ప్రత్యామ్నాయ మార్గాల్లో విడతలవారీగా విద్యుత్తు సరఫరా అందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## దమ్మపేట గౌడ యూత్ కమిటీ ఎన్నికలు

- అధ్యక్షుడిగా యార్లగడ్డ మణికంఠ ఏకగ్రీవ ఎన్నిక



**దమ్మపేట, జనవరి. 04,(ప్రజా జ్యోతి ):**దమ్మపేటలో గౌడ యూత్ కమిటీ ఎన్నికలు దమ్మపేట గౌడ సంఘం కార్యాలయంలో నిర్వహించబడ్డాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా యార్లగడ్డ మణికంఠను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కమిటీ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షుడిగా పానుగంటి సందీప్, గౌరవ సలహాదారుడిగా పానుగంటి మణికంఠ, కోశాధికారిగా మట్టా మధును ఎంపిక చేశారు. అలాగే సింహాద్రి సాయి, యార్లగడ్డ రాజా తదితరులను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అనంతరం అధ్యక్షుడు యార్లగడ్డ మణికంఠ మాట్లాడుతూ యూత్ కమిటీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. యూత్ కమిటీ సభ్యత్వ రుసుమును రూ.100గా నిర్ణయించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 11-01-2026 ఉదయం దమ్మపేట గౌడ బజారులో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో మొదటి బహుమతి రూ.5,000, రెండవ బహుమతి రూ.3,000, మూడవ బహుమతి రూ.2,000గా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, పానుగంటి మణికంఠ, గొల్లపల్లి వెంకటేష్, వీరంకి చరణ్, పానుగంటి గణేష్, పానుగంటి లోకేష్, మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, పానుగంటి శ్రీరామ్, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, సిరిబత్తుల భూషణం, మిడత వేణు, జి. ప్రసన్నకుమార్, వీరంకి చెన్నరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై దమ్మపేట పోలీసుల మెరుపు దాడి

- 35 టన్నుల ఇసుకతో పాటు లారీ స్వాధీనం – డ్రైవర్ అరెస్ట్

**దమ్మపేట, జనవరి. 04,(ప్రజా జ్యోతి ):**దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామ శివార్లలో ఆదివారం అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో దమ్మపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ బి. సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుండగా, తెలంగాణ ప్రభుత్వ అనుమతి లేకుండా ఆరికిరేవుల ఇసుక ర్యాంప్ (కోవ్వూరు ) నుంచి తెలంగాణ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్న భారత్ బెంజ్ లారీ నెం. ఏపీ 39 యూ.ఎక్స్ 4579ను అడ్డుకుని తనిఖీ చేశారు. లారీ డ్రైవర్ ప్రభాకర్ ను అదుపులోకి తీసుకున్నారు. లారీ యజమానిగా గంటా సీత మహాలక్ష్మి గా గుర్తించారు.లారీలో ఉన్న సుమారు 35 టన్నుల ఇసుకను, లారీతో సహా పంచనామా సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన ఇసుక విలువ సుమారు 35,000/ – రూపాయలగా అంచనా వేశారు. అక్రమ ఇసుక రవాణా ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగించినందున నిందితులపై కేసు నెం. 03/2026గా 318(4) బీఎన్ఎస్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సౌత్ జోన్ కు చిన్నారుల ఎంపిక





**ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:**అంతర్ జిల్లా కాకతీయ యూనివర్సిటీ జోనల్ మ్యాచ్ లలో ఇల్లందుకు చెందిన కందుకూరి నేహిత్, ప్రధ్యున్ ఖండల్ వాల్ లు అత్యంత ప్రతిభ కనపరిచి సౌత్ జోన్ టీమ్ కు సెలెక్ట్ అయ్యారని ఆదివారం కోచ్ సాయి తెలిపారు. ఈ సందర్భంగా నేహిత్, ప్రధ్యున్ మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన సెలక్షన్ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కోచ్ సాయి, తల్లితండ్రులు, సీనియర్ ప్లేయర్స్ అభినందించారు. ఈనెల 17న నుండి కర్ణాటకలోని మైసూర్ లో జరిగే సౌత్ జోన్ టోర్నమెంట్ లో కాకతీయ యూనివర్సిటీ తరుపున ఇరువురు ఆడనున్నారు.

# పునర్వసు నక్షత్రం సందర్భంగా భద్రగిరి ప్రదిక్షణ

- భద్రాద్రి రామయ్యకు స్వర్ణ పుష్పార్చన, నిత్య కల్యాణం





**భద్రాచలం, జనవరి 4,ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పునర్వసు నక్షత్రం సందర్భంగా భక్తిపూర్వకంగా భద్రగిరి ప్రదిక్షణ నిర్వహించారు. భక్త రామదాసు ట్రస్టు, కొత్తగూడెం ఆధ్వర్యంలో దేవస్థానం సహకారంతో ఈ గిరి ప్రదిక్షణ సాగింది.ముందుగా ఆలయంలో మూలవిరాట్లకు పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్త రామదాసు విగ్రహం, తూము లక్ష్మీనరసింహదాసు విగ్రహాల వద్ద పూజలు చేసి గిరి ప్రదిక్షణను ప్రారంభించారు. రామాలయ మాడ వీధుల గుండా సాగిన గిరి ప్రదిక్షణ తిరిగి ఆలయానికి చేరుకుంది.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో శ్రావణ్‌కుమార్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాస రావు, వైదిక సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.స్వామివారికి స్వర్ణ పుష్పార్చన, నిత్యకల్యాణం

ఆలయంలో స్వామివారి ఆర్జిత సేవలలో భాగంగా స్వర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ సేవలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.అదే విధంగా నిత్యకల్యాణ మండపంలో స్వామివారి నిత్యకల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, జీలకరబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనాలను వైదిక సిబ్బంది శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్య బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే జారె


- చికిత్సకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా పూర్తి సహాయం : ఎమ్మెల్యే భరోసా





**దమ్మపేట, జనవరి. 04 (ప్రజా జ్యోతి ):** అశ్వరావుపేట నియోజకవర్గానికి చెందిన పలువురు అనారోగ్య బాధితులు హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ జారె ఆదినారాయణ ఆ సుపత్రిని సందర్శించి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే , చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి అవసరమైన వైద్య సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చికిత్స విషయంలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులుతలెత్తకుండా చూస్తానని, అవసరమైన అన్ని విధాల సహాయం అందిస్తానని బాధితులకు భరోసా ఇచ్చారు. ప్రజల ఆరోగ్యం పట్ల తన నిబద్ధతను చాటుతూ, నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పు డూ అండగా ఉంటానని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తెలిపారు.

## ఐఈడి బాంబు నిర్వీర్యం



**చర్ల, జనవరి 04:(ప్రజా జ్యోతి ):**ఛత్తీస్గఢ్ దంతెవాడ జిల్లా దక్షిణ బస్తర్ పోలీస్ స్టేషన్ మాలేవాహి ఆదివారం ఉదయం 09:00 గంటలకు సి ఆర్ పీ ఎఫ్ క్యాంప్ సత్ధర్ నుండి, సెకండ్ కమాండ్ ఆఫీసర్ శ్రీ విక్రాంత్ వర్మ సి ఆర్ పీ ఎఫ్ 195 బెటాలియన్ నాయకత్వంలో యంగ్ ప్లాటూన్ ఫోర్స్ మరియు మాలేవాహి పోలీస్ స్టేషన్ నుండి 43 జిల్లా దళం యొక్క ఉమ్మడి బృందం మాలేవాహిలోని సత్ధర్ వైపు రోడ్డుపై మందుపాతర తొలగింపు విధులకు బయలుదేరాయి. మందుపాతర తొలగింపు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, వారు మాలేవాహి పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్ధర్ మాలేవాహి మధ్య రోడ్డు పక్కన ఉన్న అడవికి చేరుకున్నారు, భద్రతా దళాలకు హాని కలిగించే ఉద్దేశ్యంతో నక్సలైట్లు అమర్చిన సుమారు ఐదు కిలోల బరువున్న ఒక పాత ఫ్రెజర్ కంటైనర్ ఐ ఈ డి బాంబును సి ఆర్ పీ ఎఫ్ బి డి ఎస్ బృందం గుర్తించింది. వాటిని సురక్షితంగా అక్కడికక్కడే నాశనం చేశారు. సకాలంలో అధికారుల చర్య వలన ఎటువంటి ప్రమాదం జరగలేదని అన్నారు.

## ఆదివాసీ గ్రామంలో నిత్యవసర సరుకులు పంపిణీ

- రహ ఫౌండేషన్ సేవలు అభినందనీయం సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి



**ములకలపల్లి, జనవరి 04, ప్రజాజ్యోతి :** మారుమూల అటవీ ప్రాంతంలో నివసించే వలస ఆదివాసీలను గుర్తించి వారికి నిత్యావసర సరుకులు అందించిన రహ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని మూకమామిడి సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి అన్నారు. ఆదివారం మండలంలోని మూకమామిడి పంచాయితీ పరిధిలో గల ఏనుగప్పయ్య నగర్ గ్రామంలోని వలస ఆడివాసీలను రహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ కొర్సా ఆదిలక్ష్మి హాజరై, ఆమె చేతుల మీదుగా నిత్యావసర సరుకులను ఆదివాసీలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. .గ్రామంలో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని విద్యపై దృష్టి సారించాలని తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య,గర్భిణీ స్త్రీలకు అంగన్వాడి సెంటర్ రహదారి, విద్యుత్, రేషన్ కార్డ్ మరియు వృద్ధులకు పింఛన్ రావట్లేదని మరియు పోడు సాగు చేసుకుంటున్నా రైతులకు పోడు పట్టాలు వంటి సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులకు తెలియపరిచి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. రహ పౌండేషన్ వ్యవస్థాపకురాలు బచ్చు హరీష మాట్లాడుతూ మారుమూల వలస ఆదివాసి గ్రామాల లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంతున్నారని, కనీసం మౌఖికసదుపాయాలకు కూడా నోచుకోకుండా కనీసం ప్రభుత్వ పథకాలకు నోచుకోని స్థితిలో జీవనం సాగిస్తున్నా వారిని గుర్తించి రాహ పౌండేషన్ ఆధ్వర్యంలో చిన్న సహాయముగా ఒక్కొక్క ఇంటికి ఒక నెల సరిపడ బియ్యం నిత్యవసర సరుకులు అందజేయడం జరిగిందని తెలిపారు. అలాగే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ కొరతగా ఏర్పడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ చెట్లని పెంచాలన్నారు.ప్రతి కుటుంబం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగా స్వాములు కావాలనే ఉద్దేశంతో ప్రతి ఇంటికో మొక్కను అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ మండల నాయకులు ఎర్రగొర్ల రామారావు,నకిరేకంటి నాగేశ్వరరావు ప్రజా గొంతుక రిపోర్టర్ గడ్డం వెంకటేష్ మరియు రాహ ఫౌండేషన్ కో ఫౌండర్ కొప్పరపు నాగేశ్వరి సభ్యులు కందుకూరి రజిత, కొత్త గుండ్ల రవిచంద్ర, బచ్చు శ్రీకర్, గొర్లి తరుణ్, గ్రామ కమిటీ సభ్యులు బాబురావు, ఊకే అజయ్, మడివి గంగయ్య, ఊకే నారాయణ, మడివి విజయ్, అయితు, దేవా పాల్గొన్నారు.

# ఇల్లందు అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే



**ఇల్లందు, జనవరి 4, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ లు అన్నారు. ఆదివారం వార్డు బాట కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పరిధిలోని 7, 9, 14 వార్డులలో వారు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఓ 76 తీసుకువచ్చి ప్రజలు కట్టుకున్న ఇళ్లకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇచ్చామన్నారు. దుర్వాసన వెదజల్లుతున్న బుగ్గ వాగును ముంపుకు గురి కాకుండా అభివృద్ధి చేశామని, బస్ డిపో, వంద పడకల ఆసుపత్రి, గర్భిణీ స్త్రీలకు టిఫా స్కానింగ్, డయాలసిస్, గర్భిణీ స్త్రీలకు సర్జరీ సదుపాయాన్ని కల్పించిన ఘనత కెసిఆర్ దేనని పేర్కొన్నారు. ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు ఎంతో వెనుకబడి ఉన్న ఇల్లందు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడం జరిగిందని, ఇక సాధ్యం కాదనుకున్న బస్ డిపోను సాధించుకోవడం జరిగిందని, దూర ప్రాంతాలకు వెళ్లి డయాలసిస్ చేయించుకుంటున్న ఇల్లందు డయాలసిస్ బాధితులను దృష్టిలో ఉంచుకొని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులతో చర్చించి ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో ఓటు వాడికే నైతిక హక్కు ఒక్క గులాబీ పార్టీకే ఉందని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ప్రజలు గత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్ పార్టీ వార్డు కౌన్సిలర్లను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, మాజీ కౌన్సిలర్లు తోట లలిత శారదా, సామల మాధవి, సంద బిందు, నాయకులు పరిచూరి వెంకటేశ్వర్లు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, కొడగండ్ల నారాయణమ్మ, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, రాజశేఖర్, రాజేష్, ఉపేందర్, సంద ప్రవీణ్, చాంద్ పాషా, నెమలి నిఖిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆహ్లాద భరితంగా వ్యవసాయ విద్యార్థుల క్రీడోత్సవాలు

- పోటా పోటీగా తలపడిన క్రీడాకారులు







**అశ్వారావుపేట, జనవరి 04,ప్రజాజ్యోతి :** స్థానిక వ్యవసాయ కళాశాలలో జరుగుతున్న విశ్వవిద్యాలయ స్థాయి క్రీడాపోటీలు ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహ భరితంగా జరుగుతున్నాయి. రెండవరోజుకు చేరిన ఈ పాటల పోటీలలో క్రీడాకారులు తమ ప్రతిభ చాటుతున్నారు . ఆదివారం జరిగిన కోకో బాలుర పోటీలో జగిత్యాల వరంగల్ జట్ల మధ్య జరిగిన పోరులో వరంగల్ విజేతగా నిలవగా, వాలీబాల్ పోటీలో అశ్వారావుపేట వరంగల్ మధ్య జరిగిన పోరులో అశ్వారావుపేట జట్టు విజేతగా నిలచింది. బాస్కెట్ బాల్ బాలుర పోటీలో సంగారెడ్డి,రాజేందర్ నగర్ జట్లు తలపడగా రాజేందర్ నగర్ విజేతగా నిలచింది. బాలుర క్రికెట్ పోటీలో జగత్యాల, పాలెం జట్ల మధ్య జరుగగా జగిత్యాల విజేతగా నిలచింది. బాలుర ఫుట్ బాల్ పోటీ సిరిపిల్ల, పాలెం మధ్య జరుగగా పాలెం జట్టు గెలి చింది. 100మీ. బాలుర పోటీలో అశ్వారావుపేట, 100మీ బాలికల పోటీలో రాజేందర్ నగర్, 400మీ బాలుర పోటీలో అశ్వారావుపేట, కోకో బాలికలు అశ్వారావుపేట క్రీడాకారులు విజయం సాధించారు. వాలీబాల్లో సైపాబాద్, అశ్వారావుపేట, రుద్రంపూర్ జట్లు గెలుపొందాయి. బాలికల క్రికెట్లో అదిలాబాద్ జట్టు గెలిచినట్టు నిర్వాహకులు ప్రకటించారు.

# టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఘన నిర్వహణ



**భద్రాచలం, జనవరి 4,ప్రజాజ్యోతి :** టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి కార్యక్రమాన్ని భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా కార్యదర్శి టి. చిన్నక్క అధ్యక్షత వహించగా, యుటిఎఫ్ రిటైర్డ్ నాయకురాలు, ప్రస్తుత 20వ వార్డు మెంబర్ ఇర్పా అనసూయ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అనసూయ మాట్లాడుతూ, 1848లో సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి పూణేలో బాలికల కోసం తొలి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. బాలికల విద్యకు వ్యతిరేకంగా మత చాందసవాదులు అడ్డంకులు సృష్టించారని, పాఠశాలకు వెళ్లే సమయంలో ఆమెపై బురద జల్లడం, రాళ్లు విసరడం, దూషించడం వంటి దాడులు జరిగినప్పటికీ, వెనుకడుగు వేయకుండా దేశంలో బాలికల విద్యకు బలమైన పునాది వేసిన ఘనత సావిత్రిబాయి పూలేకే దక్కుతుందని అన్నారు.అనంతరం జిల్లా కార్యదర్శి ఎం. సత్యనారాయణ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం అభినందనీయమన్నారు. టీఎస్ యుటిఎఫ్ ఇప్పటికే 2011లోనే మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిందని గుర్తు చేశారు. టీఎస్ యుటిఎఫ్ నిర్వహించే కార్యక్రమాల్లో మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని చైతన్య స్ఫూర్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

**అనసూయకు ఘన సన్మానం...** ఈ సందర్భంగా యుటిఎఫ్‌లో కీలకంగా పని చేసి, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో 20వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన అనసూయను జిల్లా, మండల నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఎస్. విజయ్ కుమార్, ప్రాంతీయ కార్యాలయ కన్వీనర్ టీవీఎస్ ప్రసాద్, ఐటీడీఏ సబ్ కమిటీ కన్వీనర్ టి. బాలు, భద్రాచలం మండల అధ్యక్షుడు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, మండల ఉపాధ్యక్షుడు కే.ఎం. కరుణ కుమార్, మండల కోశాధికారి ఎస్. ఆశాలత, ఎఫ్‌డబ్ల్యుఎఫ్ కన్వీనర్ కే. సైదులు, సీనియర్ సభ్యులు ఎం. రజిని, బి. మమత, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు ఏ. వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు బి. రమేష్, బి. మంగ వేణి, మండల కార్యదర్శి బి. సమ్మక్క, సీనియర్ నాయకులు జె. సమ్మక్క, ఎస్. సుబ్బలక్ష్మి, కే. వసంత, ఏ. రమేష్, ఎం. రమేష్ చంద్, పి. విజయబాబు, బూర్గంపాడు సీనియర్ సభ్యులు ఎం. జె. విజయశ్రీ, ఎం.వి.ఎల్. లక్ష్మీ ప్రసన్న, భద్రాచలం సీనియర్ సభ్యుడు ఆర్. భాష్య తదితరులు పాల్గొన్నారు.




# గ్రామీణ జనానికి ఎర్ర జెండా జెండానే అండ: సాబీర్ పాషా



**గుండాల జనవరి 4 ప్రజా జ్యోతి :** దేశంలో గ్రామీణ జనానికి ఎర్రజెండానే ప్రధాన అండని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు ఆదివారం మండల కేంద్రంలో ప్రచార సభను ఉద్దేశించి ఆయన మాట్లాడారు ఈనెల 18న ఖమ్మంలో జరిగే వందేళ్ళ కమ్యూనిస్టు శత వసంత ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాత సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ అనేక పోరాటాల పటిమగల కమ్యూనిస్టు పార్టీ ప్రజల ప్రధాన అండని. నేడు దేశంలో అమలవుతున్న అనేక చట్టాలు కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితమేనని దాని ఫలితంగానే పేద ప్రజలు కమ్యూనిస్టుల వైపు ఉన్నారని పేర్కొన్నారు కమ్యూనిస్టు పార్టీల ఉద్యమాల కారణంగానే నేడు కార్మికులు ప్రజలు ప్రజాస్వామిక వాదులు ప్రభుత్వాల ను ప్రశ్నించే తత్వాన్ని కలిగి ఉన్నారని దాని ఫలితంగానే నేడు సాధించుకున్న పోడు భూముల పట్టాలు ఇతర చట్టాలు ఉన్నాయని పోరాటాల ఫలితంగా అని సమస్యలు పరిష్కారం అవుతాయని పోరాటాలకు కమ్యూనిస్టులంతా ఏకం కావాలని కమ్యూనిస్టు పార్టీల జెండా కింద ప్రజలంతా మమేకమై పోరాటాలకు బలం చేకూర్చాలని శాబీర్ పాషా అన్నారు సిపిఐ పార్టీ ఖమ్మంలో జరిపే శతాబ్ది ఉత్సవాలకు ప్రజలు వేలాదిగా తరలి ఖమ్మంలో ఐదు లక్షల మందితో జరిగే ఉత్సవ పండుగలో గుండాల మండలం నుంచి ప్రజలు వేలాదిగా తరరాలన్నారు ఖమ్మంలో జరిగే శత వసంత ఉత్సవాల ను ప్రజలు ప్రజాస్వామిక వాదులు జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి వెంకటేశ్వర్లు సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి పుల్లారెడ్డి బి కే యం యు జిల్లా కార్యదర్శి రేసు ఎల్లయ్య లక్ష్మి కుమారి పరకాజిత్ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్ ఎస్కే జాహిద్ బచ్చలి రామయ్య సాహెబ్ కుమార్ పాల్గొన్నారు.

# వేరువేరుగా పాల్వంచలో ఇద్దరు మృతి

**కొత్తగూడెం కలెక్టరేట్, జనవరి 4, ప్రజా జ్యోతి:** వేర్వేరుగా పాల్వంచలో ఇద్దరు మృతి చెందారు, ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి, స్థానిక కేటీపీఎస్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న రాముల థామస్(57) ఆదివారం ఉదయం శ్రీనివాస్ నగర్ కాలనీ సమీపంలో గల ఒక వైన్ షాప్ లో మద్యం సేవించి మృతి చెంది ఉన్నాడు, థామస్ స్ గత కొంతకాలం నుండి మధ్యాహ్నం కి బానిస కావడంతో పాటు తనకి ఫిట్స్ వ్యాధి ఉండడంతో మద్యం సేవించగా ఒక్కసారిగా ఫిట్స్ వచ్చి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు, థామస్ మృతి చెందిన విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో పట్టణ ఎస్సై సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ఈ విషయాన్ని థామస్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు, థామస్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, అదేవిధంగా పాత పాల్వంచ లోని బి సి ఎం ప్రధాన రహదారిపై భిక్షాటన చేసుకుంటున్న ఒక వృద్ధుడు మృతి చెంది ఉండడంతో స్థానికులు ఈ విషయాన్ని పోలీసులకు తెలియజేశారు. మృతి చెందిన వృద్ధుడు ఆచూకీ తెలియాల్సి ఉంది.



